క్లుప్తంగా

పనుల్లో నాణ్యత పాటించాలి



సీసీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత, ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ సూచించారు. పట్టణంలోని రెండవ వార్డులో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన సోమవారం కమిషనర్ వెంకట్‌గోపాల్‌తో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో, నాణ్యతగా చేపట్టాలని ఆయన సూచించారు. వారి వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న దీక్షలు



దీక్షలో అఖిలపక్ష నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు సోమవారం నాటికి 43 రోజులకు చేరుకున్నాయి. డివిజన్ సాధించే వరకు తాము విశ్రమించమని వారు అన్నారు. డివిజన్ మంజూరు విషయమై ప్రభుత్వం తమను మోసగించిందని వారు ఆరోపించారు.

దళితబంధు సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిద్ధరాంలు, తదితరులు

రామాయంపేట(మెదక్): దళితబంధు పథకం అమలు విషయమై ఈనెల 29న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సునకు సంబంధించి కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. దళితబంధు పథకం అమలు తీరుతెన్నుల విషయమై ఈ సదస్సులో రాష్ట్ర ప్రతినిధులు చర్చిస్తారని సంఘం జిల్లా కార్యదర్శి కేసరి సిద్ధరాంలు అన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కేసరి స్వామి, బాబు, కుమార్, పాల్గొన్నారు.

నేడు బస్వానంద ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

నర్సాపూర్‌రూరల్: మండలంలోని రుస్తుంపేటలోని బస్వానంద ఆశ్రమంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని డాక్టర్ దండెపు బస్వానందం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ధ్వజారోహణం, గణపతి, గౌరీ దేవతల ఆహ్వానం, గ్రామ దేవతల ఆహ్వానం, అమ్మవార్లకు అభిషేకం తదితర పూజలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ హాజరు కానున్నట్లు తెలిపారు.

సైబర్ మోసాలపై అవగాహన



అవుసులపల్లిలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మెదక్ రూరల్: నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపడుతూ తనిఖీలు చేస్తున్నట్లు రూరల్ సీఐ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవుసులపల్లి గ్రామంలో మెదక్ రూరల్, హవేళిఘనాపూర్, కొల్చారం, పాపన్నపేట ఎస్‌ఐలు మోహన్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, విజయ్ కుమార్‌లతో ఇంటింటికి వెళ్లి తనిఖీ చేశారు. వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

10న వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేటలోని యాదాద్రి గుట్టపై వెలిసిన లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు బుధవారం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ నిర్వాహకులు సోమవారం తెలిపారు. ఉత్సవాలకు రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మొలకలొచ్చిన ధాన్యం

కౌడిపల్లి(నర్సాపూర్): అకాల వర్షంతో తడిసిన ధాన్యం మొలకలొచ్చాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని రోజులుగా వర్షం కురుస్తుండటంతో వరి ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. ఓవైపు వరికోతలు కోసేందుకు రైతులు ఆందోళన చెందుతుండగా మరోవైపు కుప్పలు పోసిన ధాన్యం అమ్మేందుకు రైతులు నానాయాతన పడుతున్నారు. వరిధాన్యం పగలు ఆరబెట్టడం, సాయంత్రం మబ్బులు పట్టడంతో కుప్పలు వేయడంతోనే సరిపోతుంది. దీంతో రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. రెండురోజుల క్రితం కురిసిన వర్షానికి మండలంలోని రాజిపేటలో ఉపసర్పంచ్ మాధవిశివతో పాటు పలువురు రైతుల వరిధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో ఆరబెట్టేందుకు కుప్పలు తీయగా మొలకలు వచ్చాయి. దీంతో రైతులు నష్టపోతున్నామని చెబుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



రాజిపేటలో మొలకలు వచ్చిన ధాన్యం

ప్రతీ ధాన్యపు గింజ కొంటాం



షాబాద్‌తండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

టేక్మాల్(మెదక్): తెలంగాణ ప్రభుత్వం రైతుపండించినా ధాన్యాపు ప్రతీగింజను కొంటుందని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం టేక్మాల్ మండలంలోని చంద్రుతండా, అచ్చన్నపల్లి, షాబాద్‌తండా, ఎల్లుపేట గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇందులో ఎంపీపీ స్వప్నరవి, ఎంపీడీఓ భారతి, ఐకేపీ ఏపీఎం గోపాల్, పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, సర్పంచ్‌లు శ్రవంతిసర్దార్, కవితఅశోక్, బోరం చసాయిలు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ విక్రంగౌడ్, ముఖ్తార్, నాయకులు భాస్కర్, సిద్ధయ్య, రాజయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, మాణెయ్య, సత్యగౌడ్, శ్రీనివాస్, మాణిక్యం, మోహన్, కిషన్, సాయి, మహేందర్, భూమయ్య, మల్లేశం తదితరులు ఉన్నారు.

పరామర్శ

టేక్మాల్(మెదక్): టేక్మాల్ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు చల్ల వీర్‌సంగప్ప ఈనెల 4న అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సోమవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇందులో ఎంపీపీ స్వప్న, పార్టీ మండలాధ్యక్షుడు వీరప్ప, నాయకులు భాస్కర్, ముఖ్తార్, సిద్ధయ్య, సలీమ్, అవినాష్, మాణెయ్య, శ్రీనివాస్, భూమయ్య, నారాయణ, గోవిందచారి, సత్యనారాయణ, మంగళి మాణిక్యం తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు



బోనాల ఊరేగింపులో భక్తులు

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గుట్టపై వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్, వైస్ చైర్మన్ ఈశ్వరప్ప ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం గ్రామదేవతలైన దుర్గమ్మ, పోచమ్మలకు బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. బోనాల ఊరేగింపులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో భద్రకాళీ సమేత వీరభద్రుడికి అభిషేకం, అర్చన వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో సర్పంచ్ స్వరూప, ఉపసర్పంచ్ శంకరమ్మ, గ్రామపెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు బండ్ల ఊరేగింపు

మండలంలోని బొడ్మట్‌పల్లిలో కొనసాగుతున్న భద్రకాళీ సమేత వీరభద్రుడి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బస్వరాజ్ సోమవారం తెలిపారు.

'రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం'



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మెదక్ రూరల్: ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ స్థాపకుడు జీన్ హెన్రీ డొనంటు జన్మదినాన్ని పురస్కరించుకొని హవేళిఘనాపూర్ మండల పరిధిలోని గంగాపూర్, శమ్నాపూర్ గ్రామాల్లో మేడ్చల్ మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. గంగాపూర్‌లో 106 మంది రోగులను పరీక్షించి 40 మందికి, శమ్నాపూర్‌లో 96 పరీక్షించి 49 మందికి వివిధ ఆపరేషన్స్ చేసేందుకు మెడిసిటీ ఆస్పత్రికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పద్మవెంకటి, లింగం, వైద్యులు రవితేజ, దిలీప్, శ్రావ్య, సౌమ్య, వైష్ణవి, పూజ, ఆఫ్రిన్, బాధ్యులు సంజయ్, కుమారస్వామి, రెడ్‌క్రాస్ సభ్యులు దామోదర్‌రావు, యాదగిరి, శ్రీనివాస్ శర్మ, సుభాష‌చంద్రబోస్, ప్రసాద్, శ్రీకాంత్, సతీష్ రావు తదితరులు ఉన్నారు.

కొత్తపల్లి రోడ్డుకు మరమ్మతులు



రోడ్డు వేస్తున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

పాపన్నపేట(మెదక్): అధ్వాన్న రోడ్లు.. ప్రయాణికుల అవస్థలు శీర్షికతో బుధవారం 'సాక్షి'లో ప్రచురించిన వార్తకు ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. లక్ష్మీనగర్ నుంచి 12 కి.మీ దూరం పాపన్నపేట శివారు వరకు బీటీ రోడ్డు వేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

గజ్వేల్‌రూరల్: చేతికి అందిన పంటలు అకాల వర్షాల కారణంగా నేలపాలవడంతో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని బీజేపీ ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో రైతన్నలు కన్నీరుమున్నీరవుతున్నారని పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



చేగుంట(తూప్రాన్): ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న చేగుంట మండల సర్పంచ్‌లు



నిజాంపేట(మెదక్): మండలంలో..

చేగుంట(తూప్రాన్): పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మండలంలోని సర్పంచ్‌లు ఎంపీడీఓ ఆనందమేరీకి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... సర్పంచ్‌లుగా బాధ్యతలు స్వీకరించిన 8 నెలలకు చెక్‌పవర్ కల్పించగా, రెండేళ్లు కరోనాతో ఇబ్బందులు వచ్చాయన్నారు. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులను చేస్తే డబ్బులు రాక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 15 రోజుల్లో సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించాలని లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అశోక్, నెల్లూరి, ఎల్లారెడ్డి, రాములు, శ్రీనివాస్, మోహన్‌రాథోడ్, నాయకులు భాగ్యరాజు, దాసు, నర్సింలు తదితరులు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం, ఎస్ఎఫ్‌సీ ఫ్రీజింగ్ తొలగించాలని సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ వెంకటనరసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అమరసేనారెడ్డి, నరసింహారెడ్డి, అనిల్ కుమార్, అనూష, చంద్రవర్ధిని, కవిత, బాల్‌నరసవ్వ, టీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీనర్సింలు, లక్ష్మణ్ గౌడ్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

తూప్రాన్: మున్సిపాలిటీలోని 4వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 12వ వార్డులో జరుగుతున్న అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మోహన్, సాయిరాం రెడ్డి, వార్డు కౌన్సిలర్లు జ్యోతికృష్ణ, మామిడి వెంకటేష్, సత్యలింగం, రఘుపతి, రవీందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నాగులు పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి

చేగుంట(తూప్రాన్): బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎన్ చారి అన్నారు. చేగుంటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రం సంగారెడ్డిలో 11న నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌కు దుబ్బాక నియోజకవర్గ నిరుద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా యువమోర్చా అధ్యక్షుడు సురేష్‌గౌడ్, విభీషన్‌రెడ్డి, బీజేపీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎల్లారెడ్డి నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్, మండలాధ్యక్షుడు భూపాల్, సాయిరాజ్, సంతోష్‌రెడ్డి, బీజేపీ నాయకులు ఉన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

రేగోడ్(మెదక్): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మండలంలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో సోమవారం కంటివెలుగు శిబిరం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. రేగోడ్‌లో నారాయణఖేడ్ ఆర్టీసీ బస్సు డిపో నుంచి రేగోడ్, పెద్దశంకరంపేట మీదుగా ప్రతీరోజు ఉదయం, మధ్యాహ్నం మెదక్ వరకు రెండు ట్రిప్పుల బస్సు సర్వీసును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పోచారం వరకు బస్సులో ప్రయాణించారు. ప్రతీ ఒక్కరూ ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, బస్సులోనే ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ప్రయాణికులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఖేడ్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ మల్లేశయ్య, పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రాములు, సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ నర్సింలు, కోఆప్షన్ మాజీ సభ్యుడు మొహిఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

పురుగులు పట్టిన బియ్యం ఎలా తినాలి?



ముక్కి, పురుగులు పట్టిన బియ్యం

పాపన్నపేట(మెదక్): పురుగులు పట్టిన బియ్యాన్ని ఎలా తిన్నాలని అబ్లాపూర్ గ్రామస్తులు అధికారులను నిలదీస్తున్నారు. ఆహార భద్రత కార్డు ద్వారా సివిల్ సప్లై అధికారులు అబ్లాపూర్‌కు సరఫరా చేసిన బియ్యం ఉండలు పట్టి, ముక్కి దుర్వాసన వేస్తున్నాయని, పురుగులు పారుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే బియ్యాన్ని డీలర్ నిరుపేదలకు పంపిణీ చేస్తున్నాడని వాపోయారు. ఈ బియ్యాన్ని మీరు తింటారా సారూ అంటూ గ్రామానికి చెందని సిద్ధిరాములు ప్రశ్నించారు. ఈ విషయాన్ని తహసీల్దార్ మధు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే ఆ బియ్యాన్ని గోదాంకు వాపస్ పంపించి, వేరేవి తీసుకెళ్లాలని డీలర్‌కు చెప్పుతామన్నారు.

రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వం విఫలం

శివ్వంపేట(నర్సాపూర్): పాడైపోయిన గ్రామీణ రోడ్ల మరమ్మతులు చేపట్టడడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్, నాయకులు అశోక్ సాదుల, నందనాయక్, ధన్‌సింగ్‌నాయక్ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు సమావేశంలో మాట్లాడుతూ.. మండల పరిధిలోని ఉసిరికపల్లి చౌరస్తా నుంచి పోతులబోగూడ వరకు పాడైపోయిన రోడ్డు గురించి సోమవారం బీమ్లా తండాలో కంటి వెలుగు శిబిరం ప్రారంభానికి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చిన తండావాసులపై నిర్లక్ష్యంగా మాట్లాడడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజల ఇబ్బందులు కనిపించడం లేదని ఆరోపించారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొనుగోలు కేంద్రాల తనిఖీ

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తహసీల్దార్ సత్యనారాయణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరగా ధాన్యం తూకం వేయాలని ఆదేశించారు. మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో తూకం ఆలస్యం చేయొద్దని, రైసుమిల్లుల వద్ద త్వరగా అన్‌లోడ్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించాలని, లారీల ఇబ్బందులు లేవని తెలిపారు. అనంతరం తహసీల్దార్ మండల కేంద్రంలో రైస్‌మిల్లులను సందర్శించి అన్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. తహసీల్దార్ వెంట నార్సింగి ఐకేపీ ఏపీఎం అశోక్, ఇతర సిబ్బంది ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏపీఎం లక్ష్మీనర్సమ్మ సోమవారం సందర్శించారు. బీకొండాపూర్ గ్రామంలో ధాన్యం తేమశాతం కొనుగోలుకు అనుకూలంగా రావడంతో తూకంను ప్రారంభించారు. ఇబ్రహీంపూర్ గ్రామం కొనుగోలు కేంద్రంలో 15 వందల బస్తాలు తూకం వేసుకోగా ధాన్యం తరలింపుకు రెండు లారీలు అవసరం ఉన్నట్లు తెలిపారు.



నార్సింగి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

తూప్రాన్: దళితబంధు పథకంలో కమీషన్ తీసుకున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పర్శరాములు, ప్రకాష్, సాయిలు, మండల నాయకులు సత్యనారాయణ, సత్యం, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


సంక్షిప్త వార్తలు

◆ **హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు**



రామాయంపేట(మెదక్): హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంఘర్షణ సభకురామాయంపేట నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్యాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు చింతల యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ అనిల్‌కుమార్, యూత్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, భాను, రాకేశ్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థికసాయం**



శివ్వంపేట(నర్సాపూర్): అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్‌కి జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని టిక్యాదేవమ్మ గూడం సర్పంచ్ తుక్యానాయక్ అనారోగ్యంతో మల్లారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో సోమవారం పరామర్శించి రూ. 10 వేల నగదు అందజేశారు. బీమ్లా తండాలో పేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేశారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లి గ్రామంలో ఇటీవల వడ్ల రాములు మృతి చెందగా అతని కుటుంబానికి ఎన్ఆర్ఐ బాలకిషన్‌రావు తరపున కేషవరావు రూ. 5వేలు పంపిణీ చేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివ్వయ్య, గ్రామస్తులు సుధాకర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **ఉత్సవాలకు విరాళం**



చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి పెద్దమ్మ ఆలయ ఉత్సవాలకు ఇబ్రహీంపూర్ ఆలయ ధర్మకర్త కిషన్‌రావు విరాళం అందించారు. సోమవారం పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన కిషన్‌రావు మంగళవారం నుంచి జరిగే జాతరకు తనవంతుగా రూ.21వేల విరాళం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్‌చందర్, నర్సింలు, పోచయ్య, రంగంపేట నర్సింలు తదితరులు ఉన్నారు.

◆ **10న టీడీపీ సమావేశం**

నర్సాపూర్: ఈనెల 10న నర్సాపూర్‌లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి టీడీపీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశామని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకే గంగాధర్‌రావు తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. బుధవారం ఉదయం పది గంటలకు జరిగే సమావేశానికి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ హాజరవుతారని ఆయన చెప్పారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో పార్టీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేశ్ గుప్తా, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమణరావు, ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

◆ **బ్రహ్మంగారి కాలజ్ఞానం తెలియజేయడం అభినందనీయం**

గజ్వేల్‌రూరల్: బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని గ్రామ గ్రామాన తిరుగుతూ భక్తులకు తెలియజేస్తున్న విశ్వబ్రాహ్మణ ప్రచారకులు రొంజకల్లెపల్లె నవీన్ సేవలు అభినందనీయమని రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామరాజు పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ(పల్లెపహాడ్)లో బ్రహ్మంగారి కాలజ్ఞానాన్ని భక్తులకు తెలియజేసేందుకు వచ్చిన నవీన్‌ను సోమవారం సన్మానించారు.